


18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 4 అక్టోబర్ 2024 పేజీలు 8



## అంగరంగ వైభవంగా దసరా శరన్నవరాత్రులు ప్రారంభం

మహోత్సవాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్న సీపీ, కలెక్టర్

పొరపాట్లు జరుగకుండా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు

2లో



## 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు ప్రారంభం

రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 8లో...

## కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించండి

- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

8













# అంగరంగ వైభవంగా దసరా శరన్నవరాత్రులు ప్రారంభం

● మహోత్సవాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్న సీపీ, కలెక్టర్ ● పొరపాట్లు జరుగకుండా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు









**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో అంగరంగ వైభవముగా ప్రారంభమైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మొదటి రోజు గురువారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ పర్యవేక్షించారు.

ఈ క్రమంలో నగర పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుండి అన్ని సెక్టార్‌లలోని అధికారులను, సిబ్బందిని సి.సి.కెమెరాల ద్వారా మానిటర్ చేస్తూ ప్రతి సెక్టార్‌లో విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అందరికి అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని ఆదేశించారు.

అదేవిధంగా కామాండ్ కంట్రోల్ రూం వద్ద బందోబస్త్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాలను ఆకస్మిక తనిఖీ చేసి అధికారులను సిబ్బందిని భోజనాలు సమయానికి అందుతున్నాయా, క్వాలిటీగా ఉన్నాయా అని అడిగి





తెలుసుకున్నారు. దానికి బందోబస్త్ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం





**పామర్రు అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** పామర్రులోని వివిధ దేవాలయాల్లో గురువారం దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన పామర్రులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం, బుచ్చమ్మ ఆశ్రమంలోని పర్వత వర్ధిని దేవి అమ్మవారికి, బస్టాండ్ ఎదురుగా గల అంకమ్మ తల్లి దేవాలయంలోను, రాపర్ల వద్ద గల ధన్యశ్రీ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలోనూ తొలి రోజైన బుధ వారం అమ్మవార్లకు ప్రత్యేక అలంకారాలు చేసి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎడ్ల బండికి గుద్దుకుని గాయాలు





**పామర్రు అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బదిర్రాజుపాలెం కరకట్ట మీద అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ఎడ్ల బండిని గుద్దుకోవడం వల్ల ఒక వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన సేకరించిన వరాలు ప్రకారం బద్రిరాజుపాలెంకు చెందిన బాజీ రాత్రి సమయంలో ముందుగా వెళుతున్న ఎడ్ల బండికి ఎటువంటి సూచికలు లేకపోవడంతో బండి గుద్దుకుని తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన బాజీని స్థానికులు వెంటనే 108 వాహనం లో ఉయ్యూరు ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తోట్లవల్లూరు ఎస్సై రాత్రి సమయంలో ఎవరైనా ఎడ్ల బండి పై అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మంది వ్యక్తులుకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం 2,4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 33 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 09 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున 24 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## బదిలీ అయిన ఉద్యోగులకు వీడ్కోలు



**పామర్రు అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిషత్ కార్యాలయంలో బదిలీ అయిన ఉద్యోగులను పాల కవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది గురువారం సాయం త్రం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణ ఏలూరు జిల్లా ముదినేపల్లికి బదిలీ కాగా, కార్యాలయ పర్యవేక్షణ అధికారి ఎం ప్రమీల జిల్లా పరిషత్ కు, ఈ ఓ ఆర్ డి జయప్రకాష్ బాబు ఎన్టీఆర్ జిల్లా మైలవరం కు, పంచాయతీరాజ్ ఏఈ ధర్మయ్య పెడనకు బదిలీ అయ్యారు. ఈ బదిలీ అయిన అధికారులకు ఎంపీపీ దాసరి కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ళ రమాదేవి ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది సత్కరించి వీడ్కోలు చెప్పారు.

## కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**ఉయ్యూరు , మేజర్ న్యూస్ :** దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఉయ్యూరు లోని 11వ వార్డు, సుందరయ్య నగర్‌లో ఏర్పాటుచేసిన దసరా ఉత్సవాలలో మొదటిరోజు పూజా కార్యక్రమంలో సతీ సమేతంగా ఉయ్యూరు మాజీ సర్పంచ్ భ్రమరాంబతో పాల్గొని అమ్మవారికి రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అమ్మలు గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటాలమ్మ శ్రీ విజయవాడ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలు ఇంత ఘనంగా జరపడం ఆనందదాయకమని, కొలిచిన వారికి కొంగుబంగారమై అమ్మవారు భక్తులను ఎల్లప్పుడూ కాపాడుతూ ఉంటారని, ఆ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పల్యాల శ్రీను , బోనంగి సత్యం, కొల్లా లక్ష్మి, కొల్లా అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



**జగ్గయ్యపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** ఇటీవల వచ్చిన వరదల్లో తీవ్ర నష్టం వాటిల్లిన పాలేరు పరివాహక ప్రాంత గ్రామాలైన తక్కెళ్ళపాడు, బలుసుపాడు, రెడ్యానాయక్ తండా, బూదవాడ గ్రామాలలోని ఆస్తి నష్టం, పంట నష్టం, భూమి కోతకు గురైనఇటువంటి వాటికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహార చెల్లించాలని ఎన్టీఆర్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి డివి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రెడ్యానాయక తండా, బూధవాడ గ్రామాలలో గురువారం సిపిఎం పార్టీ బృందం, రైతులతో కలిసి నష్టపోయిన పంటలను, కోతకు గురైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ పాలేరు వరద తాకిడికి కొండలు, గుట్టలు కొట్టుకు వచ్చి పొలాల్లోని భారీ రాళ్లతో నింపిందని, ఈ వరదల లో వంద కేజీల రాళ్లను ఆ గ్రామ పొలాల మీదకు వచ్చి పడ్డాయని, పంట పొలాల్లో రాళ్లు నిండిపోవడంతో ఆ ప్రాంతంలో వరి పంట ఉందనే జాడ లేకుండా పోయిందన్నారు. రెడ్యానాయక్ తండ వద్ద గల వంతెన వద్ద గల రోడ్డు కిలోమీటర్ మేర కొట్టుకుపోయిందని ఆ రోడ్డు అంత భారీ రాళ్లతో నిండిపోయిందని, కోతకు గురైన భూమిని సామాన్య రైతులు బాగు చేసుకునే పరిస్థితి లేదని ప్రభుత్వం యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు, మండల తాహాసిల్దారు సైతం ఈ ప్రాంతాన్ని చూసినప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఏదో చేస్తారు అనుకున్నప్పటికీ ఈ ప్రాంతంలోని వారికి న్యాయం చేయడంలో విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు తాహాసిల్దార్ ఈ ప్రాంతానికి వచ్చి ప్రత్యక్షంగా పరిశీలించాలని నాలుగు గ్రామాల రైతులు వారి పొలం మధ్యలో ఉండి కన్నీరు మున్నీరు అవుతున్నారని 2,500 జనాభా గల రెడ్యా నాయక్ తండ గ్రామంలో ఇంత నష్టం జరిగినప్పటికీ కనీసం ఎస్పీ కమిషన్ గాని అధికారులు గానీ ఆ గ్రామాలను సందర్శించక పోవడం దారుణం అన్నారు. వరద నీరు 15 నుండి 20 అడుగుల మేర రావడంతో ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అయిందన్నారు. గత వందేళ్లుగా ఈ ప్రాంతంలో అటువంటి వరదలు రాలేదని, రాష్ట్ర మంత్రులు, అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయా గ్రామాలను పునర్నిర్మించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యటన చేసి ఈ ప్రాంతాన్ని పరిశీలించాలన్నారు. ఈ వరదలలో ఈ పరివాహక గ్రామాల్లోని పంట పొలాల్లో కరెంటు మోటర్లు పైపులు సైతం వరద నీటిలో కొట్టుకొని పోయాయని దీంతో ఆయా రైతులకు లక్షలాది రూపాయల నష్టం వాటి ఉందని తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శులకు సభ్యులు ఎన్ సి హెచ్ శ్రీనివాస్, సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ల శేషు, దాసరి నాగేశ్వరరావు, బాలు నాయక్, కె లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, భాస్కర్, రైతులు పాపయ్య, భూక్య నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, చిరంజీవి, బద్దు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పునఃరుద్ధరణ పనులు ప్రారంభం





**గ్రామాల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం నుండి ఈ స్కీమ్ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే యార్లగడ్డ**

**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ (రీ వ్యాంపుడు డిస్ట్రిబ్యూషన్ సెక్టర్) స్కిమ్ ద్వారా సుమారు 86లక్షల నిధులతో చేపట్టిన కార్యక్రమాన్ని గన్నవరం, చింతలపూడి ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, సొంగా రోషన్ కుమార్ కలిసి పూజలు చేసి పనులు ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వున్న విద్యుత్ స్థంబాలను 50సం లు పైబడి వున్న విద్యుత్ తీగలు మార్చి కొత్త వాటిని వేయటం, గ్రామంలో త్రీ ఫెస్ కరెంటు 24గంటల విద్యుత్ సదుపాయం, వ్యవసాయవిద్యుత్, గృహ సముదాయానికి వేరు వేరుగా సరఫరా చేసే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం నుండి ఈ స్కీమ్ తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి ముందుచూపుతో కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలియజేసారు. కొత్త వేలేరు గ్రామం ఏర్పాడి 105 సంవత్సరాలు గడిచిన నేటికీ తారు రోడ్డు వేసుకోలేక పోయామని, నూజివీడు నియోజకవర్గంలో ఉండగా, ఒక్కసారి గన్నవరం నియోజకవర్గంలో రెండు సార్లు ఆర్ అండ్ బి రోడ్డుకు తెలుగుదేశం ప్రభుత్వంలోనే నిధులు మంజూరు కావడంతో పనులు మొదలు పెట్టిన తదుపరి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4కోట్ల 35లక్షలు నిధులను రద్దు చేసారు, కొత్త వేలేరు గ్రామానికి న్యాయం జరుగలేదు. ఈ రోజు కొత్త వేలేరు, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, యర్ర చెరువు, బి సెంటర్, ఎం.ఎన్.కె రోడ్డుకు మండల కేంద్రానికి, వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు అనుసంద నమైన ఈ రోడ్డుకు నిధులు కేటాయిం చమని కోరుతూ కన్వీనర్ ఆవిర్నేని భవానిశంకర్, పార్టీ అధ్యక్షులు కాజా సురేష్, అంగాడల సీతారామయ్య కలిసి రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు ద్వారా శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వేలేరు గ్రామంలోనే నూతనముగా ఏర్పాటు చేసుకున్న టెక్నో ఇన్ఫ్రా రెడీమిక్స్ ఇండస్ట్రీ ని గన్న వరం, దేందులూరు, చింతలపూడి శాసన సభ్యులైన యార్లగడ్డ వెంకట్రావు, చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్ కుమార్లు కలిసి ప్రారంభించారు. 9 కోట్ల 50 లక్షలతో నూతన టెక్నాలజీతో ఈ ప్లాంట్ నిరంతరం అందరికి అందుబాటులో ఉంటుదని, 50 కిలోమీటర్ల దూరం వరకు కాంక్రీట్ మెటీరియల్ను అందిస్తామని తెలిపారు. టెక్నాలజీ ప్రకారం కంప్యూటరీ కరణ ద్వారా సమపాళ్లలో, మా వాహనాల ద్వారానే సమయానికి మెటీరియల్ అందచేస్తామని నిర్వాహకులైన మనోజ్ కుమార్, కృష్ణ, కిరణ్, శ్రీ హేమకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లమలశెట్టి రమేష్, గుండపనేని ఉమా ప్రసాద్, ఆళ్ళ గోపాలకృష్ణ, ముల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, బాణావతుల స్వామి, మాజీ ఎంపిటిసి గోళ్ళ శివనాగమల్లేశ్వ రరావు, బుర్రె బసవరాజు, శ్రీకాకుళపు భరత్, రాచప్రోలు సతీష్, జాకిర్ కాలం బాషా, షేక్ గౌస్, ధోనవల్లి వంశీ, కోడూరుమోహన్, గోళ్ళ గోపి, మాజీ సర్పంచ్ బి. కుమారి, గ్రామస్థులు మహిళ్ళలు తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫైనాన్స్ కస్టమర్లకు క్రెడిట్ లైఫ్ సొల్యూషన్స్‌ని అందిస్తున్న హెచ్‌డిఎఫ్‌సి లైఫ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ బీమా సంస్థల్లో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సుందరం ఫైనాన్స్‌తో ఎంఓయు చేసుకుంది. ఈ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విభా పదాల్కర్, సుందరం ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ లోచన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా, సుందరం ఫైనాన్స్ వినియోగదారులకు వాణిజ్య వాహనాలు, కార్లు, ట్రాక్టర్లతో సహా వివిధ రుణ విభాగాలలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ బీమా ప్లాన్‌లను హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అందిస్తుందన్నారు. 1954లో స్థాపించబడిన సుందరం ఫైనాన్స్ అనేది లిస్టెడ్, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ విస్తృత శ్రేణి ఆర్థిక సేవలు, ఉత్పత్తులను అందించడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. కంపెనీ బలమైన అసెట్ బేస్, అగ్రస్థాయి క్రెడిట్ రేటింగ్‌లు, పటిష్ఠ విలువలకు పేరు పొందిందని, కంపెనీ భారతదేశం అంతటా 700 బ్రాంచీల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉందన్నారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరెన్స్ ప్లాన్ అనేది రుణగ్రహీతకు కీలకమైన ఆర్థిక రక్షణ. రుణ గ్రహీత బాధ్యతలు కుటుంబంపై భారంగా మారకుండా ఈ ఉత్పాదన నిర్ధారిస్తుందన్నారు. రుణగ్రహీత మరణించిన సంద ర్భంలో, బకాయి ఉన్న రుణ మొత్తాన్ని జీవిత బీమా సంస్థ పూర్తిగా సెటిల్ చేస్తుందని చెప్పారు ఈ భాగస్వామ్యం సుందరం ఫైనాన్స్‌కి హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ జీవిత బీమా ఉత్పత్తులను అలాగే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను వారి కస్టమర్ బేస్‌కు అందించడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు.

## ఎస్.అమరవరంలో గ్రామసభ



**కంచికచర్ల అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** మండలం లోని ఎస్ అమరవరం గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభ జరి గింది. తేల్రప్రోలు రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఉపాధి హామీ. పనులు గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ 2025- 26 ఆర్థిక సంవత్సరం పనుల గురించి గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఈఓ నిషార్వలి, ఎఫ్ఏ బాబురావు, ఎస్సై జి రాజు మెంబర్స్ పాలపర్తి రాణి తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులు ప్రారంభం



**కంచికచర్ల అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** అమ్మవారి దేవీ నవరాత్రులు మండల కేంద్రంలోనూ మండలంలోని గ్రామాల్లో వైభవంగా ప్రారంభమ య్యాయి. గురువారం ఉదయం నుండి శివాల యాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు జరిపారు. స్థానిక శివాలయంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ నవరాత్రుల పురస్కరించుకొని 10 రోజులు పాటు అమ్మవారికి పలు అలంకరణలు విశేష పూజలు కుంకుమార్చనలు జరుగుతాయని అర్చకులు తెలిపారు.

## నూతన ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసులు ప్రారంభం



**జగ్గయ్యపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్:** జగ్గయ్య పేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదగా జగ్గయ్య పేట - విజయవాడ - జగ్గయ్యపేట ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ప్రారం భోత్సవం చేయడం జరిగినది. ఈసందర్భంగా శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) దూరప్రాంత సర్వీసులు క్రొత్త బస్సులు ఏర్పాటు చేయాలి, ప్రయాణికులకు మంచి సేవలు అందించాలని, బస్ స్టేషన్ పరిసరాలు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికుల అవసరాల మేరకు క్రొత్త సర్వీసుల ఏర్పాటు చేయాలని డిపో యాజమాన్యానికి దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో పేట ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఛైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర రావు, జగ్గయ్యపేట మాజీ ఏఎంసి చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, తెలుగుదేశం పార్టీ స్టేట్ బీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కర్రి చిన్న, కౌన్సిలర్స్ సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, పేరం సైదేశ్వర రావు, పూసల పుల్లారావు, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, ముత్యాల శేషగిరి, గింజుపల్లి కృష్ణ, పారిశ్రామిక వేత్తలు, హైర్ బస్ ఓనర్లు డిపో మేనేజర్ రఘురాం, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) యం.రజిని, డిపో సూపరింటెండెంట్ బి. నాగేశ్వర రావు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పక్టర్ చిలకా నాగేశ్వర రావు, వివిధ యూనియన్ల డిపో నాయకులు ట్రాఫిక్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**బాదం పప్పులోని పోషక విలువలతో**

## నవరాత్రి ఉత్సవాలను జరుపుకోండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** నవరాత్రి వేడుకలను దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఘ నంగా జరుపుకుంటా రు. వేడుకలను ఆస్వా దిస్తూ మంచి ఆరో గ్యాన్ని కాపాడుకో వడానికి తాజా పండ్లు, కూరగాయలు, బాదం వంటి గింజలు సహా ఆరోగ్యకరమైన పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం అనేది పండుగ ఆనందాన్ని ఆరోగ్యంతో సమతు ల్యం చేస్తుంది. నవరాత్రి ప్రత్యేక భోజనంలో బాదం పప్పును చేర్చడం వల్ల రుచి, క్రంచ్ పెరగడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. బాదం పప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. న్యూఢిల్లీలోని మాక్స్ హెల్త్‌కేర్‌లోని డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, ప్రాసెస్ చేయబడిన, చక్కెర లేదా జంక్ ఫుడ్ ను నివారించడం, బదులుగా బాదం వంటి పోషకాలను ఆహారంలో చేర్చడంపై దృష్టి పెట్టడం వల్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు.

## దక్షిణ భారత రైతులకు ప్రయోజనకరంగా యారా ఇన్నోవేటివ్ క్రాప్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** గెర్కిన్ మార్కెట్‌లో భారతదేశం ప్రపంచ నాయకునిగా ఉండగా, ఈ విజయ గాథలో దక్షిణ భారత దేశానికి చెందిన రైతు లు కీలక పాత్ర పోషిస్తున్నారు. దేశంలో 2021 నుంచి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో 12 వేల మంది గెర్కిన్ పెంపకందారులు వినూత్న వ్యవసాయ పద్ధతులను, స్థిరమైన పద్ధతులను స్వీకరించారు. ఫలి తంగా గెర్కిన్ ఉత్పాదకతలో 20 శాతం వృద్ధి, పంట నాణ్యతలో గణనీ యమైన మెరుగుదల ఉంది. పంట పోషణలో ప్రపంచ నాయకునిగా ఉన్న యారా భారతదేశంతో పాటు పలు వాటాదారుల సహకారంతో అభివృద్ధి చేసిన ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఈ మార్పును సాధించింది. అనుకూలీ కరించిన పంట పోషణ ప్రణాళికలు, ఆప్టిమైజ్ చేసిన ఎరువుల వాడకం ద్వారా సవాళ్లను అధిగమించడానికి, వారి దిగుబడిని పెంచుకునేందుకు ఈ కార్యక్రమం రైతులకు సాధికారతను ఇస్తుంది. ఇది మెరుగైన నేల ఫలసా యానికి, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించేందుకు దోహదపడింది. అదే విధంగా రైతులకు, పర్యావరణానికి ప్రయోజనాన్ని చేకూర్చింది. ఈ విధా నం 2022-23లో మాత్రమే రూ.51వేల సగటు లాభంతో వృద్ధిని చూసిన, ఇందులో పాల్గొన్న రైతులకు గణనీయమైన ఆర్థిక లాభాలను అందించింది.

## సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పండగ క్యాంపెయిన్ విడుదల




**విజయవాడ మేజర్ న్యూస్ :** పండగ ఉల్లాసాన్ని ప్రారంభిస్తూ, రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ కొత్త క్యాంపెయిన్ సెలబ్రేట్ లార్జ్ ను ప్రారంభించింది. తమ విలక్షణమైన స్టైల్, డిజైన్లను వివిధ పండగ సంబరాల్లో చేర్చాలని నేటి యువతరం ఏ విధంగా కోరుకుంటోందో క్యాంపెయిన్ చూపిస్తుంది. క్యాంపెయిన్ నినాదం జనరేషన్ లార్జ్ కా సెలబ్రేషన్ లార్జ్ బ్రాండ్ యొక్క లివ్ ఇట్ లార్జ్ సిద్ధాంతంతో యువతరం యొక్క ఈ కోరికను సొగసుగా రూపొందించింది. క్యాంపెయిన్ భారతదేశపు టి20 క్రికెట్ కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ పాల్గొన్న 360 క్యాంపెయిన్ ను చూపిస్తుంది.

## నేటి నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**కోడూరు మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పలు దేవాలయా ల్లో ప్రారంభం కానున్నాయి. కోడూరు శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద, శ్రీగంగానమ్మ ఆలయం వద్ద, విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ ఆలయం వద్ద, నరసింహపురం రామాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, ఆలయాలు బహు సుందరంగా అలంకరించారు. ఈ రోజు నుండి..తొమ్మిది రోజుల పాటు అమ్మవారి వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## కృష్ణాయూనివర్సిటీ ఇంజనీరింగ్ క్యాంపస్‌లో ఫ్రెషర్స్ డే

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక కృష్ణా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు కొత్తగా వచ్చిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలికే వేడుక అయిన ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నూతన ఉత్సాహంతో ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం బసవేశ్వర రావు మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే యొక్క జోష్ మిమ్మల్ని చూస్తుంటే కనిపిస్తుందని, ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నప్పుడల్లా మాకు మాకళాశాలలో గడిపిన రోజులు గుర్తుకు వస్తాయనీ.. విద్యార్థి అనే వాడు కావలసినంత అల్లరి చేయవచ్చు కానీ ఈ నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ సరిగా చదువుకొని ఉద్యోగం తెచ్చుకున్నప్పుడు మాత్రమే జీవితం అల్లరి పాలు కాకుండా సరైన దారిలో ఉన్నట్టు అని చెప్పుకొచ్చారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థి అనే ట్యాగ్ మిమ్మల్ని సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుందని, దానికి తగినట్టుగానే మీ నడవడిక, ఆలోచన ధోరణిని పెంపొందించు కోవాలని సూచించారు. ఇప్పుడు కళాశాలలోని మూడవ సంవత్సరం, నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాల శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు... అంతిమంగా క్యాంపస్ నుండి చదువు ముగించుకుని బయటకు వెళ్లే ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు బాగుండాలని అభిలాషించారు. తదుపరి విద్యార్థుల కేరింతలతో ఆటపాటల తో గ్రూప్ డాన్సుల కోలాహలంతో ఆడిటోరియం అంతా సందడిగా మారింది. ఇంకా ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది అంతా పాలు పంచుకున్నారు.

## రాష్ట్రస్థాయిలో మచిలీపట్నం నగరాన్ని గుర్తింపు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాంధీ జయంతి సందర్భంగా 2014, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను 3 కేటగిరీల్లో రూపొందించారు. ఇందులో వున్న 3 కేటగిరీల్లో అవార్డులు ఎంపిక చేశారు. దీనిలో భాగంగా మచిలీపట్నం నగరానికి సఫాయి మిత్ర సురక్ష శివిర్ విభాగం లో మొదటి అవార్డుకి ఎంపికైంది. మచిలీపట్నానికే ఇదిగర్వ కారణం. ఈ సందర్భగా గౌరవ కలెక్టర్ డీకే బాలాజీ వారి కార్యాలయం లో వారి ఛాంబర్‌లో కమిషనర్ వెంకట సత్య బాపిరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ లను, హెల్త్ అసిస్టెంట్ లను, స్వచ్ఛ భారత్ ఇన్చార్జి నాగేశ్వరరావు, అశోక్ ని కలెక్టర్ ప్రశంసా పత్రం మెమొంటోలతో సత్కరించారు.

## సత్యమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం



**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** దసరా మహోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ గొల్లపూడి కమిషనర్. ఉత్సవ కమిటీని నియామకం చేశారు. నందిగామ మండలం అంబారుపేట గ్రామాల్లో వేంచేసిన శ్రీ సత్యమ్మఅమ్మ వారి ఆలయంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులగా మాంచాల మాధవరావు, చుండు శ్రీనివాసరావు, దర్శ వెంకటేశ్వర్లు, కావేటి వీరమ్మ, తొండపు పార్వతి, సామినేని సత్యనారాయణ, బెల్లంకొండ కాంతారావు, కొత్త మాసు రాజారావు, బెల్లంకొండ అమరయ్య నియమితులయ్యారు, ఆలయ ఈవో జెల్లి హరి గోపీనాథ్ సత్యమ్మఅమ్మవారి ఆలయంలో ఉత్సవ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించారు. దసరా ఉత్సవాల్లో రాజకీయాలకతీతంగా భక్తి భావంతో కమిటీ సభ్యులుభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఉత్సవాలు విజయవంతం చేయాలని ఈవో కోరారు.

# డ్రోన్ల సహాయంతో పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణ








## అమ్మవారి భక్తులకు ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

### కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తూ పారిశుధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, దసరా మహోత్సవాలకి వచ్చిన అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల ఆదేశించారు. గురువారం ఉదయం సీతమ్మ వారి పాదాలు, వినాయకుడి గుడి, రథం సెంటర్, అమ్మవారి గుడి పైకి కమిషనర్ ధ్యానచంద్ర వెళ్లి క్షేత్రస్థాయిలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. గురువారం నుండి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు అధికం మొత్తంలో ఉంటారు కాబట్టి, అధికారులకు దిశ నిర్దేశాలిస్తూ అధికారులందరూ వారికి కేటాయించిన ప్రదేశాలలో నిరంతర పర్యవేక్షణలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. వీఎంసీ కమిషనర్ ధ్యాన చంద్ర మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తూ ఎక్కడైతే వ్యర్థాలు ఎక్కువ ఉన్నాయో వాటిని డ్రోన్ తో కనిపెట్టి ఎప్పటికప్పుడు అధికారులను తెలియజేస్తే అధికారులు సత్వరమే సిబ్బంది చేత అవి త్వరితగతిన శుభ్రపరిచేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీఎంసీ ఏర్పాటుచేసిన ఉచిత తాత్కాలిక మరుగుదొడ్లు, క్లాక్ రూమ్స్, చెప్పుల స్టాండు, త్రాగునీరు ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లోటు లేకుండా, స్టాక్ ఉండేటట్టు చూసుకోవాలని, భవాని ఘాట్ పున్నమి ఘాటు స్నానాల ఘాటు దగ్గర పారిశుధ్య నిర్వహణలో లోపం ఎటువంటి లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పారిశుధ్య పనులు వేగవంతం చేయండి

### మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ ఆదేశాలు

**పెడన,మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల సందర్భంగా పట్టణంలో గల వివిధ దేవాలయాల్లో పారిశుధ్య పనులు వేగవంతంగా చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తమ చాంబర్లో అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఈరోజు నుంచి జరగబోవు దసరా ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని 23 వార్డులలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా,6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యం (బాబూలాల్),, మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు, మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఎన్విరాన్మెంట్ అండ్ పర్యావరణ కార్యదర్శిలు, వార్డు మేస్త్రీలు పాల్గొన్నారు.



# లోకాసమస్తా సుఖినో భవన్తు అనేదే సనాతన ధర్మం

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**కోడూరు, మేజర్ న్యూస్ :** లోకంలో ఉన్న సమస్త జీవులు సుఖంగా ఉండాలని కోరే తత్వమే హిందూతత్వమని అదే సనాతన ధర్మమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో వైసీపీ పాలనలో కల్తీ నెయ్యి వినియోగానికి నిరసనగా జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్య దీక్ష విరమణ సందర్భంగా జనసేన పార్టీ పిలుపు మేరకు బుధవారం రాత్రి కోడూరు మండలం ఉల్లిపాలెంలో గంగానమ్మ గుడి వద్ద నుంచి అభినవ మేల్కొటగా ప్రసిద్ధి చెందిన శ్రీమన్నారాయణ స్వామి వారి దేవస్థానం వరకూ నగర సంకీర్తన, కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకుని బృందావన స్వామీజీచే పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకాసమస్తా సుఖినో భవన్తు అనే హిందూ తత్వమే సనాతన ధర్మమన్నారు. లోకంలో ఉన్న సమస్త జీవాలు సుఖంగా శాంతిగా జీవించాలని, కక్షలు, కార్పణ్యాలు పెంచుకోకుండా శాంతియుతంగా సమరసతా భావనతో జీవించాలని సనాతన ధర్మం బోధిస్తోందన్నారు. ధర్మో రక్షతి రక్షితః అన్నట్లు ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. సనాతన కాలం నుంచి వస్తున్న ప్రాచీన కళలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రాచీనమైన కోలాట ప్రదర్శన ఏర్పాటు చేసిన జనసైనికులను అభినందించారు. ఉత్తరాంధ్ర నుంచి పూర్వం మారిషస్ వెళ్లి స్థిరపడిన తెలుగు కుటుంబాల వరకు తమ కోలాట ప్రతిభను వ్యాప్తి చేసి అక్కడ పది వేల మంది కోలాటం కళాకారులను తీర్చిదిద్ది మన సంస్కృతిని వ్యాప్తి చేస్తున్నారన్నారు. ప్రాచీనమైన సనాతన కాలం నుంచి వస్తున్న కోలాటం, భజన కళలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక వేడుకలుగా ప్రజల మధ్య ఐక్యత పెంచుతాయన్నారు. ప్రజల్లో ఐక్యత పెరిగితేనే బలహీనపడుతున్న కుటుంబ వ్యవస్థ మళ్ళీ పునరుజ్జీవం పొందుతుందన్నారు. అనేక ప్రాచీన దేవాలయాలు ఉన్న దివిసీమలో ఆధునిక దేవాలయంగా ఆవిర్భవించిన ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ స్వామి దేవస్థానం అద్భుతమైన నిర్మాణంగా నిలిచిందన్నారు. ఈ దేవాలయ వాతావరణంలోనే పవిత్రత, ఆధ్యాత్మికత ఉంటాయన్నారు. అయితే గత వైసీపీ పాలనలో తిరుమల పుణ్యక్షేత్ర ప్రాభవం, ఆధ్యాత్మిక శోభ కోల్పోయిందన్నారు. వైసీపీ పాలనలో లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనే విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమలతో సహా రాష్ట్రంలోని దేవాలయాలన్నీ ప్రక్షాళన కావాలనే సంకల్పంతో కార్యక్రమాలు చేపట్టారన్నారు. పూర్వం విద్య, ఆయుర్వేద వైద్యం, నాట్యం, సంగీత కళలకు, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలుగా భాసిల్లిన దేవాలయాలను బ్రిటిష్ వారి కాలం నుంచి ప్రభుత్వాలే పరిరక్షిస్తుంటే గత ఐదేళ్లలో దేవాదాయ శాఖలో జరిగిన అవినీతి ఏ శాఖలో జరగలేదన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు దేవాలయాలను సక్రమంగా కాపాడుతున్నాయా అనే ప్రశ్న ఉదయిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయాల ఖ్యాతిని కాపాడుకునేందుకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన శివ కృష్ణ మురళి కోలాట భక్త బృందంచే మురళి కోలాటాన్ని ప్రదర్శించగా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ రెండు గంటలు కేటాయించి ఆసక్తిగా కోలాటాన్ని వీక్షించారు. చాలా అద్భుతంగా కోలాటం ప్రదర్శించారని చిన్నారులను, భక్త సమాజ సభ్యులను, గేయాలు ఆలపించిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, లింగారెడ్డిపాలెం సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా, సాలెంపాలెం ఎంపీటీసీ సభ్యులు లంకే భాస్కరరావు, బీజేపీ ఆర్టీయే జిల్లా కన్వీనర్ కొండవీటి రామకృష్ణ, జనసేన కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, జరుగు ఆదినారాయణ, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన నాయకులు గుడివాక శివరావు, యర్రంశెట్టి దామోదరరావు, బడే రాజశేఖర్ పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూషడపు భాను మూర్తి, కాగిత రామారావు, బోలిశెట్టి విఠల్ రావు, గుడిసేవ సూర్యనారాయణ, బడే భావన్నారాయణ, కడవకొల్లు రంగా, అడుసుమిల్లి రాము, కోట ప్రసాద్, అప్పికట్ల వినోద్, అప్పిగట్ల మణికంఠ, తోట అశోక్, జరుగు లక్ష్మణ, జరుగు పోతురాజు, తుంగల నారాయణ, కోట సుబ్బారావు, కోట వేణు, చందు రామాంజనేయులు, దాసరి సాంబశివరావు, కోలా సోమేశ్వరరావు, కోక్కిలిగడ్డ రఘురామయ్య, నడకుదుటి బుల్లయ్య, గల్లా పాండురంగారావు, కోట సురేంద్రతోపాటు పెద్ద సంఖ్యలో కూటమి నేతలు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# దక్షిణాయానంలో వచ్చే అతి ముఖ్యమైన పండుగ దసరా



**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని 16 వ వార్డు జానకిరామయ్య కాలనీ దుర్గ నగర్‌లో దుర్గ దేవి ఆలయాన్ని, రామన్నపేట రోడ్డు కారం మిల్లు వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని, 4 వ వార్డు శ్రీ కన్యకాపరమేశ్వరి శ్రీచక్ర మందిరాన్ని, 10 వ వార్డ్ డాక్టర్ భానుప్రసాద్ రోడ్డులో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాన్ని ఎన్డీయే కూటమి నేతలతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొని వేదపండితుల ఆశీర్వచనం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పొందారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం ఇస్తారు శరన్నవరాత్రుల్లోనే దుర్గాదేవి మహిషాసురుడ్ని వదించారు. హిందువుల ప్రధాన పండుగలలో విజయ దశమి ఒకటి. దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో (దసరా ) అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. తొలి మూడు రోజులు పార్వతిగా, తర్వాతి మూడు రోజులు లక్ష్మీగా, చివరి మూడు రోజులు సరస్వతిగా ఆరాధిస్తారు. నవరాత్రుల్లో దేవిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం. శరన్నవరాత్రుల్లో నవదుర్గల అలంకారంలో పరాశక్తి దర్శనమిస్తుంది. నవరాత్రుల్లో మొదటిరోజు అమ్మవారు త్రిశూల ధారిణి అయిన హిమవంతుని కుమార్తెగా, శైలపుత్రిగా నంది వాహనంపై భక్తులకు దర్శనమిస్తుంది. రెండో రోజు పరాశక్తి బాలాత్రిపుర సుందరీదేవి అలంకారం. మూడో రోజు ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో.. శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి చాలా విశిష్టత ఉంది. జగన్మాత చదువుల తల్లి సరస్వతీ రూపంలో దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీని పురాణాలు అభివర్ణించాయని తెలియజేసారు.




## వృద్ధులకు వస్త్రాలను పంపిణీ చేసిన గొల్లపూడి ఇబ్రహీం

**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని మాగల్లు గ్రామంలో కేకే వృద్ధాశ్రమంలో గాంధీ జయంతి పునస్కరించుకొని వృద్ధులకు నూతన వస్త్రాలను టిడిపి మైనార్టీ నాయకుడు గొల్లపూడి ఇబ్రహీం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఇబ్రహీం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు షేక్ కరిముల్లా డాక్టర్ పాల్, ఖాదర్ బాబా, ఇమ్రాన్ భాష,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పలు ఆలయాల్లో దసరా ఉత్సవాలు ప్రారంభం





**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** మండలంలో ని పలు దేవి ఆలయాల్లో గురువారం దసరా శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆల యంలో ఈవో గెల్లి హరి గోపీనాథ్ పర్యవేక్షణలో ఆలయ పురోహితులు వేదమంత్రోచ్చారణ నడు మ సుప్రభాత సేవ,రజిత కవచ అలంకరణ, ఖడ్గమాల కుంకుమార్చన పూజలు చండీ సహిత రుద్ర హోమాధి క్రతువులు పూజలు జరిగాయి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గురువారం పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక శ్యామలాంబ దేవి అమ్మవారికి రజిత కవచ అలంకరణ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో వాసవి మాత బాలా త్రిపుర సుందరి దేవి గా, మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహాలక్ష్మి అమ్మ వారి బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.. ఆలయాల్లో అర్చక స్వాములు అమ్మవార్లకు అష్టోత్తర సహస్ర నామం పూజలు ఖడ్గమాల శ్రీ చక్ర నవవర్ణార్చన ఖడ్గమాల అష్టోత్తర సహస్రనామ పూజలు సామూహిక కుంకుమార్చనలు మూలమంత్రహోమాది క్రతువులు పూజలు జరిగాయి. ఆయా ఆలయాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నగర సుందరీకరణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగర సుందరీకరణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్లో మునిసిపల్ అధికారులు, ముడా అధికారులతో కలిసి మచిలీపట్నం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముడా పరిధిలోని పోర్టు డంప్యార్డు లేఔట్లు ఉన్న రేఖా చిత్రపటాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి డివైడర్ లపై వివిధ కళాకృతులతో రంగులను వేయించేందుకు టెండర్లను పిలవాలన్నారు. అంతేకాకుండా వివిధ ప్రదేశాల్లో ఉన్న లలిత కళల (ఫైన్ ఆర్ట్స్) కళాశాల విద్యార్థులను పిలిపించి వారి చేత రహదారి డివైడర్లపై వివిధ రకాల కళాకృతులను ఆకట్టుకునే విధంగా రంగులు వేయుటకు కృషి చేయాలన్నారు. ఇందుకోసం ముందుగా రంగులు వేసే స్థలాలను గుర్తించాలన్నారు. ఒక ప్రణాళిక రూపొందించి ఆ ప్రకారం అమలు చేయాలన్నారు. అలాగే కొన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో వాహనాల వ్యర్థ పరికరాలు సామాగ్రితో కూడా విజయవాడలో మాదిరిగా కళాకృతులు రూపొందించి ఏర్పాటు చేయాలన్నారు ప్రస్తుతం నగరంలో ఆంధ్ర జాతీయ కళాశాల సమీపంలో చల్లపల్లి మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో పర్యావరణ నివేదిక ప్రకారం ఉన్న లక్ష టన్నుల చెత్తాచెదారాలను తొలగించి శుభ్రం చేయుటకు స్వర్ణాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కు, మున్సిపల్ పరిపాలన కమిషనర్ కు లేఖలు రాసి అనుమతులు నిధులు మంజూరయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అసలు నగరంలో వాస్తవంగా రోజుకు ఎంత చెత్త సేకరిస్తున్నారు,గురువారం పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. అందులోంచి ప్రతిరోజు 18 టన్నుల పొడి చెత్త వేరు చేసి గుంటూరులోని జిందాల్ కంపెనీకి 2 కంపాక్టర్లు ద్వారా పంపడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్కు వివరించారు. అసలు నగరంలో వాస్తవంగా రోజుకు ఎంత చెత్త సేకరిస్తున్నారు ఎంత వినియోగిస్తున్నారు ఎంత మిగులుతుంది అనే వివరాలు ఈ గురువారం పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు నగరంలో సేకరించిన చెత్తాచెదారాల్లో తడి చెత్త పొడి చెత్తలను వేరు వేరు చేయాలన్నారు ఇందుకోసం వెండార్లు సిద్ధంగా ఉన్నారని వారికి స్థలం గుర్తించి అప్పగించాల్సిన అవసరం ఉందన్నారు. బందరు పోర్టు నుండి ప్రతిరోజు 25వేల క్యూబిక్ మీటర్ల వ్యర్థాలు వస్తున్నాయని వాటిని వినియోగించి లోతట్టు ప్రాంతాలు పూడ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ముడా డిప్యూటీ కలెక్టర్ పద్మావతి మునిసిపల్ ఈ ఈ లు భూషణం శ్రీకాంత్ ప్రజారోగ్య ఈ ఈ రాంప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ముడ సర్వేయర్ శివ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజా దర్బార్

**జగ్గయ్యపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. కావున జగ్గయ్యపేట రూరల్ మండల పరిధిలోని పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రామారావు, శీలం లక్ష్మయ్య, సోమ్లా నాయక్, గంగవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విజయదశమి పండుగ ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ అని పీ వీ ఫణి కుమార్ అన్నారు. గురువారం ఫణి కుమార్ మాట్లాడుతూ దసరా హిందువుల ముఖ్యమైన పండుగ అని, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు 10వ రోజు విజయదశమి కలసి దసరా అంటారన్నారు. ఈ దసరా పండుగ ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ అన్నారు. ఈ దసరా పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది అన్నారు. ఈ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి ఒక్కో రోజు ఒక్కో అలంకారం చేస్తారన్నారు. ఈ తొమ్మిది రోజులు ఎంతో శ్రద్ధతో, భక్తితో అమ్మవారిని పూజిస్తే సకల పాపాలు తొలగుతాయి అన్నారు. దసరా పండుగ చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవస్థానంలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు



**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని నెహ్రూ నగర్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ ప్రధాన అర్చకులు యోగానందాచార్యులు పురోహితులు గౌరీపెద్ది శేష ల వేదమంత్రోచరణల మధ్య అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధూప దీప నైవేద్యాలు భక్తుల కుంకు మాభిషేకంతో భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ నకరికంటి విశ్వేశ్వరరావు కోశాధికారి గద్దె మసూదన్ రావు సభ్యులు కేదార్నాథ్ శర్మ, రాటకొండ రాధాకృష్ణ, కొమరగిరి వాచస్పతి మాలంపాటి వెంకటనారాయణ, మహంకాళి భాస్కరరావు,కొంగర దుర్గాప్రసాద్ దగ్గరుండి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు పరిశీలించారు నవరాత్రులు తొమ్మిది రోజులు భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మ దర్శనం



**కోదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని లింగారెడ్డి పాలెం,గ్రామంలో ఏంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపురసుందరి సమేత శ్రీ గోకర్ణేశ్వరస్వామి దేవస్థానంలో ఈరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి అవతారంలో దర్శనం ఇచ్చారు. కావున భక్తులందరూ పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాద స్వీకరించి అమ్మవారు కృపకు పాత్రులు కావాల్సిందిగా, ఆలయ ఈవో సిహెచ్.సుధాకర్ రావు తెలిపారు.

## వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవస్థానంలో గురువారం దేవశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు, ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ దేవతగా వీరాజిల్లుతున్న లంకమ్మ అ మ్మవారి ఆలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 5వ వార్డులోని కంచి కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో, 9 వ వార్డులోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో, మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచేసి ఉన్న ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతి అమ్మవారిని, మాదివాడ వారి కులదైవం అయిన అంకాలమ్మ అమ్మవారిని బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మొదటి రోజు ఆలయాలు అన్నీ భక్తులతో కళకళలాడాయి. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

## అభిషేకాలతో ప్రారంభమైన నవరాత్రి మహోత్సవాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గీతామందిరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో అభిషేకాలతో ప్రారంభం అయ్యాయి. దేవ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలతో ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ అర్చక స్వామి దివి నరసింహామూర్తి ఆధ్వర్యంలో న్యాయవాది సనకా రఘురామ ప్రసాద్, గోవిందరావు, శ్రీహరిరావు దంపతులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సహస్ర నామాలతో కుంకుమ అర్చనలు, సువర్ణ పుష్పాలతో అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త శ్రీహరి బాబు పర్యవేక్షించారు.

## 4వ సారి ఎండిఆర్‌టి గా నిరూప్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ జీవిత భీమా సంస్థ కార్యాలయంలో ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యధిక వ్యాపారం చేసి 4 వ సారి మిలినియం డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి అర్హత సాధించిన చుండూరు నిరూప్‌కు జీవిత భీమా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. గురువారం ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డెవలప్ మెంట్ అధికారి శివరంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నిరూప్ దంపతులను దుసాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ హరిప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ విధంగా ప్రతి సంవత్సరం ఎండిఆర్‌టి ఏజెంట్‌గా ఉన్నత క్లబ్ అయిన గెలాక్సీ సిఓటి, టిఓటిలను కూడా సాధించాలని అభిలాషించారు. ఎండిఆర్‌టి చేయడం అంటే ఒక కళ అని, అలాంటి ఓ కళను సాకారం చేసుకుని నాల్గోవ సారి తమ ప్రతిభను చూపి అమెరికాలో జరిగే సమావేశానికి అర్హత సాధించి నిరూప్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది. ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం నిరంజన్‌రావు, సెక్రటరీ అంబటి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ తుంగల వెంకట గిరి, ఏజెంట్ మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని నిరూప్‌ను ఘనంగా సత్కరించారు.

## చిట్టిబాబుకు ఎమ్మెల్యే పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబును శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. చిట్టిబాబు ఇటీవల రోడ్డు ప్రమాధానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చిట్టిబాబును మండలి బుద్ధప్రసాద్ గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గోనాలని మండలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఘంటశాల రాజామోహన్‌రావు, యలవర్తి ఆది, దాసినేని మురళి, లుక్కా శ్రీనివాసరావు, అవనిగడ్డ ఆంజనేయులు, దాసరి శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైసీపీ అభివృద్ధికి సైనికులుగా పనిచేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రానున్న రోజుల్లో వైసిపి అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పిలుపు నిచ్చారు. రానున్న ఎం.ఎల్.సి ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేయాలని కృష్ణా, గుంటూరు జిల్లాల వైసిపి ఎం.ఎల్.సి అభ్యర్థి గౌతమ్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయడానికి చర్చించేందుకు ఎం.ఎల్.సి అభ్యర్థి విచ్చేసి నియోజకవర్గంలోని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఎంతో వ్యతిరేకత వచ్చిందని, గడిచిన వంద రోజులలో రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వెల్లువెత్తుతుందన్నారు. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, రాష్ట్ర ప్రజలు ఎవరూ ఆ విషయాన్ని మర్చిపోలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వైసిపి నాయకులు సైనికులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తనపై జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకంతో ఎం.ఎల్.సి అభ్యర్థిగా ప్రకటించడం ఆనందదాయకంగా ఉందని, సార్వత్రిక ఎన్నికల అనంతరం అవనిగడ్డ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించడంతో నాయకులు, కార్యకర్తలకు ఎంతో ఉత్సాహం వచ్చిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు తప్పులు చేయడంతో వైసిపి ఓటమి పాలైందని, 2025 మార్చి నెలలో జరిగే కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ల, ఎం.ఎల్.సి ఓట్లు నమోదు చేయించి రానున్న ఎం.ఎల్.సి ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో సింహాద్రి రమేష్ బాబు నాయకత్వంలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎం.పి.పి తుంగల సుమతీలతో పాటు 6 మండలాల నేతలు పాల్గొన్నారు.



## తూతూ మంత్రంగా గ్రామ సభ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ తూతూ మంత్రంగా జరిగింది. రాష్ట్ర డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గ్రామ స్వరాజ్యం, గ్రామ పంచాయితీల బలోపేతానికి కృషి చేసేందుకు గ్రామ సభల ద్వారా అభివృద్ధిని చేసుకోవాలని పిలుపు నివ్వడంతో గురువారం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభ నామమాత్రంగా మమ అనిపించారు. గ్రామ సభకు మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గోనాల్సి ఉండగా, గ్రామ సచివాలయ సిబ్బంది మినహాయించి ఎవరూ పాల్గోనకపోవడంతో మమ అని సరిపెట్టారు. ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాను గత గ్రామ సభలో సూచించిన అభివృద్ధి పనులు ఏ మేరకు చేశారో వివరాలు తెలియచేయాలని కోరగా, దాటవేత సమాధానంతో సరిపెట్టారు. గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగాయని,డ్రైనేజీలో పూడిక తీత పనులు చేయాలని ప్రస్తావించగా వెంటనే ఆ దిశగా పనులు నిర్వహిస్తామని చెప్పినప్పటికి నేటి వరకు చేయకపోవడం ఏమిటి అని బాను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి కమ్మిలి సుందరి, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, పంచాయితీ వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. పులిగడ్డ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 1, 2 వార్డులలో డ్రైనేజిలోని పూడిక తీత పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, కార్యదర్శి అనిత లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కూటమి నేతలపై స్టేషన్‌లో పిర్యాదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్న కూటమి నేతలపై బడే గౌతమ్ పిర్యాదు చేశారు. ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి వారి లడ్డులో వినియోగించే ఆవు నెయ్యిలో యానిమల్ ఫాట్ కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తూ యావత్ ప్రపంచంలోని హిందువుల మత విశ్వాసం దెబ్బ తినేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వారికి పూర్తి మద్దతు ఇస్తూ సోషల్ మిడియా, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ప్రచారాన్ని కల్పిస్తూ నిజంగానే తప్పు జరిగిందేమో అన్నట్లు సృష్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి వనిత, కె మాధవి లత లపై గురువారం బడే గౌతమ్ అవనిగడ్డ ఎస్.ఐ కె శ్రీనివాస్‌కు పిర్యాదు చేశారు. వీరితో పాటు కృష్ణాజిల్లా ఎస్.పి, డిప్యూటి సూపరిడెంట్ ఆఫ్ పోలీస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు కాపీలను అందచేశారు.

## హైదరాబాద్ నుండి అవనిగడ్డకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నుండి అవనిగడ్డకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్.టి.సి డిపో మేనేజర్ కె హనుమంతురావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిహెచ్ఈఎల్, మియాపూర్, కెపిహెచ్‌బి, ఈసిఐఎల్ నుండి అవనిగడ్డకు ఈ నెల 3 వ తేది నుండి 11 వ తేది వరకు పండుగ తరువాత అవనిగడ్డ నుండి ఈ నెల 13, 14,15 తేదిలలో హైదరాబాద్‌కు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఈ విషయాన్ని మన ప్రాంత ప్రయాణికులు గమనించి ఆర్.టి.సి బస్సులలో ప్రయాణం చేసి సుఖవంతమైన ప్రయాణం ప్రత్యేక బస్సులలో అదనపు చార్జీలు లేకుండా మామూలు చార్జీలతో ప్రయాణించేలా చర్యలు తీసుకున్నట్లు, ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

## వరద బాధితులకు వంట పాత్రలు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** గురువారం చల్లపల్లి మండలం ఆముదార్లంక లో వరద బాధితులకు విద్యాకుటుంబం ఆధ్వర్యంలో వంట పాత్రలు, కుక్కర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరదల్లో సర్వస్వం కోల్పోయిన 2600 వరద బాధిత కుటుంబాలకు నియోజకవర్గ విద్యాకుటుంబం రూ.29.78 లక్షలతో సహాయం చేయటం అభినందనీయమన్నారు. చల్లపల్లి విజయా అకాడమీ రూ.5 లక్షలు సహాయం అందించటంతోపాటు ఉపాధ్యాయులు సరుకులు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడకుదిటి ఆదిలక్ష్మి, సీఐ కె.ఈశ్వరరావు, ఎమ్మీ వో పి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నేతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహిషాసురుడుపై దుర్గాదేవి సాధించిన విజయానికి గుర్తుగా దసరా నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రుల మొదటి రోజు పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఇంచార్జ్ అడ్మిన్, యస్ వి డి ప్రసాద్, ఏ ఒ మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొనగా, ఎస్పీ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి కార్యాలయ సిబ్బందికి దేవి నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు,సిబ్బంది అందరూ ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో తులతూగాలని ఆ దుర్గా దేవిని ప్రార్థించారు. దేవి నవరాత్రుల పూజ హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ నవరాత్రులు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ప్రజలందరికీ ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుడివాడలో బస్టాండ్ నిర్మాణానికి తొలి ప్రాధాన్యతనిస్తా





## నూతన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ

**పామర్రు అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** గుడివాడ ఆర్టీసీ డిపోలో మూడు నూతన బస్సు సర్వీసులను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము గుడివాడ ఆర్టీసీ డిపో దుస్థితిని కొనకళ్ళకు స్వయంగా వివరించారు. గోతుల మయంగా ఉన్న ఆర్టీసీ డిపో ప్రాంగణాన్ని చైర్మన్ కొనకళ్ల స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ డిపో మెరక తోలడానికి రూ.9 కోట్లు ఖర్చు చేసి పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. లక్షలాదిమంది ప్రజలకు ఉపయోగపడే బస్టాండ్ ను గాలికి వదిలేసి వారి కమిషన్ల కోసం డిపోకు కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేశారని ఆరోపించారు. గుడివాడలో అధునాతన బస్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తానని, ఆర్టీసీ చైర్మన్‌గా గుడివాడకు తొలి ప్రాధాన్యతనిస్తానని పేర్కొన్నారు. గుడివాడ ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ చైర్మన్ గా మొదటి పర్యటనను గుడివాడలో చేపట్టానన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు గుడివాడ బస్టాండ్ సమస్య పరిష్కారానికి అనేకసార్లు కృషి చేశానని తెలిపారు. గతంలో ఉన్న శాసనసభ్యుని సహకారం లేకపోవడంతో బస్టాండ్ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎమ్మెల్యే రాముతో కలిసి గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులు చేపడతామని ఈ సందర్భంగా కొనకళ్ళ హామీ ఇచ్చారు. గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ సమస్యను పరిష్కరించాలని చైర్మన్ నారాయణరావుకు చేతులెత్తి మొక్కుతున్నానని స్థానిక శాసనసభ్యుడు వెనిగండ్ల రాము ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత పాలకుల మూర్ఖత్వం వల్లనే బస్టాండ్ సమస్య తీవ్రత ఎంతో పెరిగిపోయిందన్నారు. కనీస బుద్ధి లేకుండా గత పాలకులు బస్టాండ్ నిర్మించకుండా తొమ్మిది కోట్లతో డిపో అభివృద్ధి చేశారన్నారు. ఏ ప్రభుత్వమయినా ప్రజల అవసరాలకు తొలి ప్రాధాన్యత నిస్తే, గత వైకాపా ప్రభుత్వం కమిషన్లకు ప్రాధాన్యతనిచ్చిందని ఆరోపించారు. గుడివాడపై ప్రత్యేక శ్రద్ధతో తొలి పర్యటన తమ ప్రాంతంలో చేపట్టిన నారాయణరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ నారాయణరావు సహకారంతో కొత్త ప్లాన్‌తో గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గుడివాడ ప్రజల కష్టాలు తెలిసిన నారాయణరావు ఆర్టీసీ చైర్మన్ కావడం సంతోషకరమన్నారు. వర్షం కురిస్తే గుడివాడ బస్టాండ్ చెరువును తలపిస్తుందనీ, నా చిన్నప్పటి నుంచి ఇదే పరిస్థితి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. గుడివాడలోనే కాదు రాష్ట్రంలో కూడా పరిస్థితులు పాలనా మారాయని, ప్రజల కష్టాలు తీర్చడానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు.

# వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెట్టడం హర్షణీయం

## ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** మచిలీపట్నం లో నిర్మిస్తున్న వైద్య కళాశాలకు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు పెట్టనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా హర్షం వ్యక్తం చేశారు. పామర్రు లోని శాసనసభ్యుల కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గ పరిధిలోని భట్లపెనుమర్రు గ్రామానికి చెందిన పింగళి వెంకయ్య పేరును వైద్య కళాశాలకు పెట్టడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. భట్లపెనుమర్రు ప్రజలు కూడా దీనిపై స్పందిస్తూ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి చేసిన కృషి ఫలితంగానే వైద్య కళాశాలకు పింగళి వెంకయ్య పేరును పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని ఆయన చెప్పారు. ఇందుకు గాను భట్లపెనుమర్రు గ్రామస్తులు తరఫున నియోజవర్గ శాసనసభ్యునిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఎంపీ బాలశౌరికి కృతజ్ఞతలు తెలిపుతున్నానని పేర్కొన్నారు. అలాగే పింగళి వెంకయ్య కు భారతరత్న కూడా ఇచ్చి సత్కరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందుకుగాను తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే ఇటీవల కూరిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాలకు నష్టపరిహారం జమ చేయడం జరిగిందన్నారు.

ఇంకా కొంతమందికి నష్టపరిహారం అందువలసి ఉందని, రైతులు ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురాగా తాను జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ కార్యదర్శితో ప్రత్యేకంగా మాట్లాడగా తిరిగి పేరు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. ఈనెల 5వ తేదీ వరకు నష్టపరిహారం వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని, కావున నియోజకవర్గంలోని బాధిత రైతులందరూ ఈ విషయాన్ని గమనించి నష్టపోయిన తమ పంట వివరాలను నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# దసరా మహోత్సవాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి



**పామర్రు అక్టోబర్ 3 మేజర్ న్యూస్ :** గుడులవాడగా ఎంతో ప్రసిద్ధిగాంచిన గుడివాడ నియోజకవర్గంలో ప్రజలందరూ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవ వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పాల్గొన్నారు. తొలుత వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి పట్టు వస్త్రాలను శిరస్సుపై ఉంచుకొని మేళతాళాల వాయిద్యాల మధ్య దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దేవస్థాన ప్రాంగణంలోని ఉప ఆలయాల్లోని దేవతామూర్తులను దర్శించుకొని శ్రీ భీమేశ్వర స్వామి వారికి- శ్రీ పార్వతి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాల పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయంలో శరన్నవరాత్ర మహోత్సవాల కలశాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రతిష్టించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేయగా, దేవస్థానం ఈవో కందుల వేణుగోపాలరావు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే వెనిగండ్ల రామును సత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా నేడు శరన్నవరాత్రి మహోత్సవాలు ఎంతో వైభవంగా ప్రారంభమవడం సంతోషకరమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు యక్కలి మణిదీప్, చేకూరి జగన్మోహన రావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), పెద్దు శ్రీకాంత్, పల్లెబాట రాజా, లోయ శివాజీ, జోగా బాలకృష్ణ, వీర్ల వెంకటేశ్వరరావు, కొండా నాగమయ్య, ఏలూరి వీరయ్య, మిక్కిలినేని రమేష్, పోలాసి ఉమయ్య, దేవదాయ శాఖ ఉద్యోగులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారికి విశేష అలంకరణలు



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో కొల్లిపర నాగపోతురాజు జెండా ప్రతిష్ట చేసి కార్యక్రమాలు ప్రారంభించారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నగర సంకీర్తన. పల్లకీసేవ జరిగింది. ఆలయంలో అమ్మవారు తొలిరోజు శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు మామిళ్లపల్లి శివరామకృష్ణ అమ్మవారికి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీబాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయం, లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయాల్లో అమ్మవార్లకు విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు చేశారు.

## ఘనంగా ప్రారంభమైన లలితా త్రిపుర అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు కోటలో వేంచేసి ఉన్న కోదండ రామస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కలశ స్థాపనతో ఘనంగా ప్రారంభమయ్యాయనీ రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సతీ సమేతంగా కలశ స్థాపన చేశారు. బాలా త్రిపుర సుందర దేవికి కుంకుమ పూజ నిర్వహించారు. కోదండరామ స్వామి దేవస్థానంలో నవరాత్రి సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారికి అలంకారాలు, హోమాలు జరుగుతాయని అదేవిధంగా చివరి రోజున మహా చండీ హోమము, జమ్మి చెట్టు పూజ, అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. ఈ నవరాత్రి వేడుకలను ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు.

## వరద బాధితులకు నష్టపరిహారం అందించాలి



**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** సిపిఎం నందిగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరదల వల్ల నష్టపోయిన వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని నందిగామ తాసిల్దార్ కి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ పట్టణం ఒకటో వ వార్డ్ మార్కెట్ యార్డ్ వెనక పక్కన ఇటీవల కాలంలో వచ్చిన వరదల వల్ల సుమారు 50 మంది కుటుంబాలు వరదల్లో ఇల్లు మొత్తం నీట మునగటం జరిగింది. వారికి ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం అందించలేదు. అదేవిధంగా మంచినీరు అందక ఇబ్బంది పడుతున్నారు. రోడ్లు మొత్తం పాడైపోయి రాకపోకులకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం ఎటువంటి సాయం చేయలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం అందరికీ సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరద బాధితులు పరసా సుబ్రహ్మణ్యం, గోనెల వెంకట్రావు, కాసర్ల కోటేశ్వరరావు, రాచకొండ కృష్ణ మహిళలు పాల్గొన్నారు.

## హిందూ కళాశాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేవి నవ రాత్రులు సందర్భంగా హిందూ కాలేజీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహంకి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పళ్ళు సారె సమర్పించిన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ బందరు పార్లమెంట్ సభ్యులు,కొనకళ్ళ నారాయణ రావు, యార్లగడ్డ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు ప్రారంభం



## గనులు, భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 2025 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి బందరు పోర్టు ప్రారంభించుటకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి గురువారం తమ నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నంలో పర్యటించి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించడం, డంపింగ్ యార్డ్ సందర్శించి అక్కడ పరిస్థితిని పరిశీలించడం, అదేవిధంగా బందరు పోర్టు ఆకస్మికంగా సందర్శించి పనులు పరిశీలించడం పట్ల, ఆయా సమస్యల పరిష్కారానికి, బందరు పోర్టు పనులు వేగవంతం చేయడానికి ఆదేశాలు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత గల మచిలీపట్నాన్ని పట్టిపీడిస్తున్న చెత్త సమస్య పరిష్కరించేందుకు సీఎం ఆదేశాల మేరకు అవసరమైన అంచనాలు రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ప్రతిరోజు 100 టన్నుల చెత్త వస్తుందని, దీనిని రోజువారి డిస్పోస్ చేయడానికి కోన రోడ్డులో 13.50 ఎకరాలు గుర్తించినట్లు, సుమారు 12 కోట్లతో చెత్త సేకరించడంతో పాటు, చెత్తను సెగ్రేట్ చేసి క్లియర్ చేయడానికి సుమారు 3 కోట్లతో ట్రీట్మెంట్ ప్లాం ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 84 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను దశలవారీగా ఏడాదిలోగా క్లియర్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. నగరంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చేపట్టిన పనులు కొనసాగించడం తోపాటు, ఎత్తిపోతల ద్వారా వర్షపు నీటిని బయటకు పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు తద్వారా ముంపు నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి యాదర వద్ద భూమి గుర్తించినట్లు, అదేవిధంగా మంగినపూడి వద్ద భూసేకరణ చర్యలు తీసుకుంటామన్నారు. జలజీవన్ మిషన్ కింద 220 కోట్ల రూపాయలతో ఇంటింటికి కుళాయిలు మంజూరుకు పనులు చేపట్టుటకు త్వరగా టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మంగినపూడి బీచ్ వంటి వివిధ పర్యాటక ప్రదేశాలను కలుపుతూ సర్క్యూట్ టూరిజం కింద స్వదేశీ దర్శన్ కేంద్ర పథకం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి పోర్టు ఆకస్మికంగా సందర్శించి ఆకస్మిక తనిఖీలకు ఇక్కడి నుంచి నాంది పలికారని, పోర్టు పనులు స్వయంగా పరిశీలించారని, రాజధానికి దగ్గరగా ఉండే బందరు పోర్టు బ్రిటిష్ కాలంలో విలసిల్లిన విధంగా అభివృద్ధి చేసేందుకు, 2025 డిసెంబర్ నాటికి పోర్టు పనులు పూర్తి చేయుటకు ఆదేశాలు ఇచ్చారన్నారు.

ఇన్ లాండ్ వాటర్ వేస్ కింద అమరావతి నుండి నేరుగా పోర్టు వరకు బందరు కాలువ ద్వారా రవాణా అభివృద్ధి చేయడం ద్వారా పోర్టుకు కనెక్టివిటీ.ఏర్పడుతుందన్నారు. ఈ దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.బందర్ పోర్టు నిర్మాణంతో మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలగకుండా కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం, ఎంపెడ ద్వారా సుమారు 150 నుండి 200 కోట్లతో పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యత గల ఆంధ్ర జాతీయ కళాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏ జే కళాశాలను టేకప్ చేయడంతో పాటు, క్రిటికల్ మైనింగ్ అంశంలో రీసెర్చ్ కోసం గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రోల్డ్ గోల్డ్ పరిశ్రమను ఎమ్మెస్ ఎంఈ క్రింద క్లస్టర్ డెవలప్మెంట్ చేయడానికి, డిజైనింగ్ లో నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మచిలీపట్నం నుండి రేపల్లె- బాపట్ల రైల్వే లైన్ ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో. గొర్రెపాటి గోపీచంద్, ఇలియాష్ పాషా తదితరుల పాల్గొన్నారు.

# కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించండి..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇసుకను సమృద్ధిగా అందుబాటులో ఉంచేందుకు జిల్లాలో కొత్త ఇసుక రీచ్ లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మతో కలిసి మైనింగ్, రవాణా, పోలీసు, భూగర్భ జల, పోర్టు తదితర అధికారులతో ఉచిత ఇసుక విధానంపై సమీక్షించారు. అదే సమయంలో ఆయన ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలలో రీచ్ ల నుంచి ఇసుకను తీసుకువచ్చి బయట నిలువ చేసేందుకు ఎనిమిది స్టాక్ యార్డులను గుర్తించడం జరిగిందన్నారు. స్టాక్ యార్డుకు కనీసం ఇద్దరు చొప్పున షిఫ్ట్ పద్ధతిలో పోలీసు సిబ్బందిని నియమించాలని, వారికి ఇతర బందోబస్తు విధులకు ఇబ్బంది కలగకుండా నియమించాలని సూచించారు.జిల్లాలో కొత్త ఇసుక రీచ్ లను గుర్తించి, అందులో పట్టా భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాధాన్యత అంశమని, ఆయన ఆదేశాల మేరకు నిర్మాణానికి అవసరమైన ఇసుకను సమకూర్చేందుకు ప్రత్యేక ఇసుక రీచ్ ను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి ప్రసాద్, మైనింగ్ ఏడి కొండారెడ్డి, డిపిఓ జే అరుణ, ఇరిగేషన్ శాఖ ఈఈ కృష్ణారావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎండి.ఎల్. సిద్ధిక్, భూగర్భ జల శాఖ, పోర్టు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సేవల్లో అన్నదానానిదే అత్యున్నత స్థానం



## రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణం

**విజయవాడ అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** సమాజంలో ఎంతోమంది తమ తమ ఆకాంక్షల మేరకు సమాజ సేవకు వారి పరిధి మేరకు అందిస్తున్న సేవల్లో అన్నదానానిదే అత్యున్నత స్థానమని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణం అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి తాడేపల్లి లోని రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ నివాసితులు అడుసుమిల్లి వెంకట కృష్ణ ప్రసాద్, నిర్మల, యార్లగడ్డ ఉపేంద్ర, విజయలక్ష్మి, శ్రీహర్ష, టేకుమట్ల శ్రీకాంత్, తంగిరాల రామకృష్ణ, వెంకట శ్రీనివాసరావు, చంద్రశేఖర రావు, ఉయ్యూరు కోటేశ్వర రావు, పద్మావతి, వేమూరి ప్రసాద్, వెంకటలక్ష్మి బృందం 10 టన్నుల కూరగాయలను విరాళంగా అందించారు. ఈ కూరగాయల వాహనానికి గురువారం నాగభూషణం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావడం లభించే అవకాశం అందరికీ ఉండదన్నారు. మనం చేసే ప్రతి పని వెనుక భగవంతుని సహకారం ఉంటుందని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిన కీర్తిశేషులు మండవ కుటుంబరావు వంటి వ్యక్తుల ఆశయాలను కొనసాగిస్తున్న మరడ నాగేంద్రను అభినందించారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. మనం చేసే ప్రతి సత్కార్యము మనం నమ్మిన దైవశక్తి పిలుపు మేరకే నిర్వహించగలుగుతున్నామన్నారు. ధార్మిక సేవలో పాల్గొనడం, కార్యక్రమాలు నిర్వహించడంలో ఉండే ఆనందం అంతులేని సంతోషాన్ని, మానసికంగా మన మనసుల్లో సానుకూలమైన దృక్పథాన్ని పెంపొందిస్తుందని శాస్త్రవేత్తలు సైతం వివిధ పరిశోధన ద్వారా గుర్తించారని తెలిపారు. తనకు ఉన్నదానిలో ఒకరికి ఇవ్వడం అనే సంతోషం మనలో ఒక గొప్ప చైతన్యాన్ని నింపుతుందన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ అద్వితీయ వితరణకు సహాయం అందించిన ప్రతి ఒక్కరూ అభినందనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ సభ్యులు, పలువురు ధార్మిక, ఆధ్యాత్మికవాదులు పాల్గొన్నారు.



# అలజడులు సృష్టిస్తే సహించేది లేదు

**నవాబుపేటలో పోలీస్ కవాతు నిర్వహించిన ఎస్ఐ అర్జున్**

**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** మండలంలో సమస్యాత్మక గ్రామమైన నవాబుపేటలో పోలీస్ కమిషనర్ రాజేంద్రబాబు ఉత్తర్వుల మేరకు డీజీపీ రూరల్ మహేశ్వరరాజు నేతృత్వంలో ఏసీపీ రవికిరణ్ సహకారంతో స్థానిక ఎస్ఐ అర్జున్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ జరుగుతున్న ఇబ్బందికర సంగతుల దృష్ట్యా గ్రామంలో అలజడులు సృష్టిస్తే సహించేదే లేదన్నారు. ఎవరైనా గొడవలు సృష్టించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే సహించేదే లేదన్నన్నారు.సమస్యలు సృష్టిస్తే ఎంత గొప్పవరైనా చట్టం ముందు తలగ్గాల్సిందే అని అన్నారు.రాజకీయ నాయకులు సమన్వయం పాటించి గ్రామంలో అల్లర్లు జరగకుండా చూడవల్సిన బాధ్యత మీ మీదనే ఉందన్నారు.గ్రామంలో ప్రశాంత వాతావరణానికి నాంది నాయకులే పలకలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె. బాలకృష్ణ



**నందిగామ, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** నందిగామ డివిజన్ నూతన ఆర్డీవో కే.బాలకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సి ఎం ఓలో పనిచేసి ఇటీవల బదిలీలలో భాగంగా నందిగామ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వచ్చారు. పూర్వపు ఆర్డీవో జీఏడి సెక్రటేరియట్ రిపోర్ట్ చేసి ఉన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆర్డీవో కే. బాలకృష్ణ కు అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ఎంపీడీవోగా జి నితిన్



**జగ్గయ్యపేట,అక్టోబర్ 3,మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వివిధ సేవలందించిన రమేష్ బాబు గుంటూరు జిల్లాకు బదిలీ కాగా, సాదారణ బదిలీల లో భాగంగా జగ్గయ్యపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.నితిన్ ది.03.10.2024 నుండి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎం. రమేష్ బాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఉన్న విషయం విదితమే.

## బాధ్యతలు స్వీకరించిన అధికారులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్:** సాధారణ బదిలీల్లో భాగంగా చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులు బాధ్యతలు స్వీకరించారు. డీటీగా శ్రీలత, ఆర్ఐగా ఘంటసాల కృష్ణమోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చల్లపల్లి మండలానికి కొత్తగా చల్లపల్లి 1 వీఆర్వోగా మత్తి గోపాలకృష్ణ, లక్ష్మీపురం 1 వీఆర్వోగా తూము శ్రీనివాసరావు, ఆము దార్లంక వీఆర్వోగా పెనుమూడి వెంకటేశ్వరరావు బదిలీపై వచ్చారు. ఇప్పటికే మండలంలో వీఆర్వోలుగా పనిచేస్తున్న పరిశె కిరణ్కుమార్ మాజేరు వీఆర్వోగా, కోట కిరణ్ కుమార్ లక్ష్మీపురం 2 వీఆర్వోగా, జయరాం లక్ష్మీపురం 3 వీఆర్వోగా, గొల్లపూడి రాజేంద్ర చల్లపల్లి 3 వీఆర్వోగా బదిలీ అయ్యారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999